ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.07.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నీట్ పేపర్ లీకేజీ అంశం, విద్యార్థుల ఆందోళనలపై ప్రతిపక్షాల నిరసనల వల్ల పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.
2. ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామన్న ప్రకటన - విద్యా వ్యవస్థలో ఒక మైలురాయి అని కేంద్ర పెట్రోలియం , సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అభివర్ణించారు.
3. ఈరోజు దేశ వ్యాప్తంగా ఆదాయపు పన్ను దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.
4. స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో 23వ కామన్వెల్త్ క్రీడలు నిన్న సాయంత్రం ఓవో హైడ్రో వేదికగా అధికారికంగా ప్రారంభమయ్యాయి.

**LS-RS ADJOURN**

నీట్ పేపర్ లీకేజీ అంశం, విద్యార్థుల ఆందోళనలపై ప్రతిపక్షాల నిరసనల వల్ల పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే, కార్గిల్ యుద్ధంలో దేశం కోసం ప్రాణాలర్పించిన భారత సాయుధ దళాల అమరవీరులకు సభ ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ... ఈ ఏడాది జూలై 26 నాటికి 'కార్గిల్ విజయ్ దివస్' 27వ వార్షికోత్సవం పూర్తవుతుందని గుర్తు చేశారు. ఈరోజు మన జవాన్ల అజేయమైన ధైర్యసాహసాలకు, శౌర్యానికి, అత్యున్నత త్యాగానికి చిహ్నంగా నిలుస్తుందని కొనియాడారు. అనంతరం అమరవీరుల స్మృత్యర్థం సభ్యులు కొద్దిసేపు మౌనం పాటించారు.

**BYTE - OM BIRLA**

అటు రాజ్యసభలోనూ సభా కార్యక్రమాలు ప్రారంభం కాగానే కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు. రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ. .. 1999 కార్గిల్ యుద్ధంలో భారతదేశం సాధించిన విజయానికి గుర్తుగా ఈ రోజును జరుపుకుంటామని , అసాధారణ సవాళ్లను ఎదుర్కొని దేశ సమగ్రతను కాపాడిన సాయుధ దళాల నిశ్చయానికి సభ కృతజ్ఞతలు తెలుపుతోందని పేర్కొన్నారు. ఎగువ సభ కూడా అమరవీరుల గౌరవార్థం కొద్దిసేపు మౌనం పాటించింది.

**Byte - C P Radhakrishnan**

నివాళుల అనంతరం స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నో త్తరాలను ప్రారంభించడానికి ప్రయత్నించగా , ప్రతిపక్ష సభ్యులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని ఛైర్మన్ కోరినప్పటికీ విపక్షాలు వినకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

NSD

## PURI - FAST TRACK COURT

ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామన్న ప్రకటన దేశ విద్యా వ్యవస్థలో ఒక మైలురాయి అని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అభివర్ణించారు. దీనివల్ల పేపర్ లీకేజీలకు పాల్పడే నిందితులకు కఠినమైన శిక్షలు ఖరారవుతాయని , అలాగే ఇలాంటి నేరాలకు పాల్పడకుండా ఇదొక బలమైన నిరోధకంగా పనిచేస్తుందని మంత్రి సా మాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సమస్య వల్ల నష్టపోయిన యువ విద్యార్థులకు వేగవంతమైన న్యాయం అందేలా ఈ ఫాస్ట్ ట్రాక్ కోర్టులు చూస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

## PM - CABINET - PAPER LEAK

పేపర్ లీకేజీ ఘటన జరిగి రెండున్నర నెలలు కావస్తున్న నేపథ్యంలో , ప్రభుత్వం పలు కీలక చర్యలు తీసుకుందని , నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. విద్యార్థులు తమ విద్యా సంవత్సరాన్ని నష్టపోకుండా చూడటం ప్రభుత్వ

ప్రాథమిక బాధ్యత అని , అందుకే వెంటనే పరీక్షలు నిర్వహించడం అత్యవసరంగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. పేపర్ లీకేజీ అనేది చిన్న విషయం కాదని , దీనివల్ల లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని తనకు తెలుసని అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనను సిద్ధం చేయాలని నిన్ననే తాను సంబంధిత శాఖలను ఆదేశించానని , ఆయా విభాగాలు నిరంతరం శ్రమించి నిన్న అర్ధరాత్రి కల్లా డ్రాఫ్ట్ ను తనకు సమర్పించాయని మోదీ వెల్లడించారు. క్యాబినెట్ సహచరుల సూచనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత దీనికి తుది రూపాన్ని ఇస్తామని చెప్పారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లును వీలైనంత త్వరగా ఆమోదింపజేయడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

బైట్ ... ప్రధానమంత్రి, మోదీ

NSD

**SCINDIA - WANGCHUK**

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షను విరమించుకోవాలనే నిర్ణయం.. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించడంలో ప్రభుత్వం చూపిస్తున్న దృఢ సంకల్పంపై ఆయనకు ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. పేపర్ లీకేజీలపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తామని , పరీక్షల సంస్కరణలను బలోపేతం చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతరం వ్యక్తపరుస్తున్న బలమైన సంకల్పాన్ని సింధియా తన సోషల్ మీడియా పోస్ట్ లో గుర్తు చేశారు. దేశ పురోగతిని నడిపించే ప్రధాన శక్తి భారతదేశ యువత అని , వారి భవిష్యత్తును ప్రమాదంలో పడేసేందుకు ప్రయత్నించే ఎవరైనా సరే కఠినమైన శిక్షను ఎదుర్కొంటారని హెచ్చరించారు. దేశ యువత ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు.

NSD

**NDMA BRICS MEETING**

'జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఈరోజు న్యూఢిల్లీలో విపత్తు ముప్పు తగ్గింపుపై బ్రిక్స్ దేశాల మంత్రిత్వ స్థాయి సమావేశాన్ని నిర్వహి స్తుంది. ఈ సమావేశానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ అధ్యక్షత వహిస్తారు. విపత్తు ముప్పు తగ్గింపులో బ్రిక్స్ దేశాల మధ్య సహకారానికి ఈ సమావేశం ఒక మైలురాయిగా నిలుస్తుందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. విపత్తులు అనేవి స్థిరమైన అభివృద్ధి , వాతావరణ స్థితిస్థాపకత , ఆర్థిక స్థిరత్వం , మానవ భద్రతకు వ్యవస్థాగత ముప్పుగా మారుతున్నాయనే గుర్తింపును ఈ సమావేశం ప్రతిబింబిస్తోందని పేర్కొంది. ఈ సమావేశంలో 10 బ్రిక్స్ సభ్య దేశాల మంత్రులు , ప్రతినిధి బృందాల అధిపతులు పాల్గొంటారు.

NSD

**INCOME TAX DAY**

ఈరోజు దేశ వ్యాప్తంగా ఆదాయపు పన్ను దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఆదాయపు పన్ను శాఖ ఏర్పాటు , దాని వృద్ధిని స్మరించుకోవడంతో పాటు.. పారదర్శకమైన , సాంకేతిక ఆధారిత, పన్ను చెల్లింపుదారులకు అనుకూలమైన పన్ను పరిపాలన వైపు దేశం సాగించిన ప్రయాణాన్ని ఈ సందర్భం ప్రతిబింబిస్తుంది. దశాబ్దాలుగా భారతదేశ పన్ను వ్యవస్థ అద్భుతమైన మార్పులకు లోనైంది. ముఖ్యంగా 1981 లో పన్ను పరిపాలనలో కంప్యూటరీకరణను ప్రవేశపెట్టడం ఒక పెద్ద మలుపుగా నిలిచింది. పన్ను చలానాల ఎలక్ట్రానిక్ ప్రాసెసింగ్.. సాంకేతిక ఆధారిత సంస్కరణలకు పునాది వేసింది. ఆ తర్వాత 1995 లో పర్మనెంట్ అకౌంట్ నంబర్ ను ప్రవేశపెట్టడం ద్వారా ఆర్థిక లావాదేవీల ట్రాకింగ్ , అనుసంధానం మరింత సులువైంది. ఇక ఆదాయపు పన్ను రిటర్నుల ఆన్‌లైన్ ఫైలింగ్ ప్రారంభంతో డిజిటల్ విప్లవం మరింత వేగం పుంజుకుంది. ఇటీవలి కాలంలో ఆదాయపు పన్ను శాఖ పన్ను నిర్వహణను మరింత బలోపేతం చేయడానికి AI, మెషిన్ లెర్నింగ్ వంటి అధునాతన సాంకేతికతలను కూడా స్వీకరిస్తోంది.

NSD

**REV. COMMONWEALTH GAMES**

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో 23వ కామన్వెల్త్ క్రీడలు నిన్న సాయంత్రం 'ఓవో హైడ్రో' వేదికగా అధికారికంగా ప్రారంభమయ్యాయి. బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్ III, రాణి కెమిల్లా, బ్రిటీష్ ప్రధాని ఆండీ బర్న్ హామ్, కామన్వెల్త్ స్పోర్ట్ ప్రెసిడెంట్ డోనాల్డ్ రుకారే సమక్షంలో ఈ క్రీడలు ప్రారంభం అయ్యాయి. 10 రోజుల పాటు జరగనున్న ఈ ఈవెంట్‌లో 74 దేశాలు పాల్గొంటున్నాయి. భారత బృందానికి పతాకధారిగా మీరాబాయి చాను , అధికారిక బాటన్ బేరర్‌గా లవ్లీనా బోర్గోహైన్ నాయకత్వం వహించారు. ప్రారంభ వేడుకలకు ముందే భారత్ తన పతకాల ఖాతాను ఖాయం చేసుకుంది. మహిళల 75 కేజీల బాక్సింగ్ విభాగంలో కేవలం ఐదుగురు అథ్లెట్లు మాత్రమే బరిలో ఉండటంతో , ఒలింపిక్ పతక విజేత లవ్లీనా బోర్గోహైన్‌కు 'బై' లభించి నేరుగా సెమీ ఫైనల్‌కు చేరుకుంది. మరోవైపు , లాన్ బౌల్స్ పోటీలలో భారత జట్టు తొలిరోజే ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది.

ఈరోజు పురుషుల టీమ్ , వ్యక్తిగత రౌండ్లలో జిమ్నాస్టు తపేశ్వ ర్ నా థ్ దాస్ , స్వాతిష్ కేపీ , తపన్ మొహంతి , యోగేశ్వర్ సింగ్ తమ పోటీలను ప్రారంభించనున్నారు. పారా స్విమ్మర్ RVVBK బుడిగిన - పురుషుల 100 మీటర్ల ఫ్రీ స్టైల్ S-13 విభాగంలో పాల్గొం టారు. రాత్రి ఫైనల్స్ జరుగుతాయి. అలాగే శ్రీహరి నటరాజ్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ హీట్స్‌లో తలపడతారు.

NSD

**BHUVNESH : SAPNA DPP 24.07.2026**

**LS-RS ADJOURN**

Both the Houses of Parliament have been adjourned till 12 noon following opposition protest over the NEET paper leak case and student protest. When the Lok Sabha assembled for the day at 11:00 AM, the House paid tributes to the martyrs of the Indian Armed Forces who gave supreme sacrifice during the Kargil war. Speaker Om Birla said that 26th July this year marks the 27th anniversary of Kargil Vijay Diwas. He said, this day stands as a symbol of the indomitable courage, valour, and supreme sacrifice of the Jawans. Mr Birla said that during the Kargil War, the brave soldiers of the Indian Armed Forces displayed unparalleled courage and unwavering resolve, overcoming treacherous mountainous terrain, harsh conditions, and extreme weather to defend the nation's sovereignty. The Speaker said, the entire nation will forever remain

indebted to these immortal martyrs who laid down their lives in the service of the motherland.

**(Byte - Om Birla)**

The House observed silence in the memory of the martyrs of the Kargil War.

Later when the Speaker tried to take up the Question Hour, the opposition members started sloganeering, demanding resignation of Union Education Minister Dharmendra Pradhan. Mr Birla urged opposition members to cooperate in running the House, but they did not pay heed to the advice of the Speaker, which led to adjournment of the House till 12 noon.

When Rajya Sabha began its proceedings at 11 AM, the House paid homage to the martyrs of the Kargil War. Chairman C P Radhakrishnan said that Kargil Vijay Diwas commemorates India’s victory in the 1999 Kargil War. He said the day honours the brave officers and soldiers of the Armed Forces who defended the sovereignty and territorial integrity of the nation with exemplary courage, valour, and unwavering devotion to duty. Mr Radhakrishanan said the House express its profound gratitude to all members of the Armed Forces whose indomitable courage, steadfast determination, and selfless dedication in the face of extraordinary challenges continue to inspire the nation.

**(Byte - C P Radhakrishnan)**

The Upper House also observed silence as a mark of respect to the memory of the martyrs. After that, the Chairman tried to take up Zero Hour and allowed Leader of Opposition Mallikarjun Kharge to speak. Mr Kharge raised the issue of NEET paper leak and student protest over the matter. As uproar continued from the opposition and treasury benches, the Chairman adjourned the House till 12 noon.

**<><>DIPENDRA/ANUPAM/1139**

**BHUVNESH DP-I 24.07.2026**

**SCINDIA - WANGCHUK**

Union Minister Jyotiraditya Scindia has said that activist Sonam Wangchuk's decision to end his fast reflects his trust in the Government's firm commitment to protect students' interests. In a social media post, Mr Scindia said that Prime Minister Narendra Modi has consistently reiterated

his strong resolve to act decisively against paper leaks and strengthen examination reforms. He said India's youth are the foremost force driving the nation's progress, and anyone attempting to jeopardise their future will face the strictest punishment. Mr Scindia also said that safeguarding the interests of the country's youth remains a top priority for the Government.

**<><>ROHAN/BHANU/1003HRS**

**BHUVNESH DP-I 24.07.2026**
**PURI - FAST TRACK COURT**

Union Minister for Petroleum and Natural Gas Hardeep Singh Puri has described the announcement to set up fast-track courts as a milestone for the country's education system. In a social media post, Mr Puri said that the initiative will ensure stringent punishment for the culprits of paper leaks and also serve as a strong deterrent against such crimes. He added that the fast-track courts will ensure speedy justice for young students affected by this malaise.**<><>VISHNU/ROHAN/0941HRS**

**BHUVNESH DP-I 24.07.2026**
**INCOME TAX DAY (WITH V/C)**

Income Tax Day is being observed across the country today, marking another milestone in India's evolving taxation system. The Occasion commemorates the establishment and growth of the Income Tax Department while highlighting the country's journey towards a transparent, technology-driven and taxpayer-friendly tax administration. More From Our Correspondent :

**(VC - ROHAN)**

**Over the decades, India's tax ecosystem has witnessed remarkable transformation. A major shift came in 1981 with the introduction of computerisation in tax administration. The electronic processing of tax challans laid the foundation for technology-driven reforms. This was followed by the introduction of the Permanent Account Number, or PAN, in 1995, which enabled better tracking and integration of financial transactions. The digital revolution further gathered pace with the launch of online filing of Income Tax Returns. E-filing significantly reduced**

**paperwork, lowered compliance costs and allowed taxpayers to access services anytime. In recent years, the Income Tax Department has embraced advanced technologies such as Artificial Intelligence and machine learning to further strengthen tax administration. Income Tax Day serves as a reminder that a modern and efficient tax administration promotes voluntary compliance and contributes to the nation's overall development. Rohan for Akashvani News Delhi.**

**<><>ROHAN/BHANU/1146**

**SHUKLA MP-II 24.07.2026**

**REV. COMMONWEALTH GAMES**

The 23rd Commonwealth Games (CWG) began in Glasgow, Scotland with a spectacular and colourful opening ceremony. King Charles III declared the Games open in the presence of Queen Camilla, British Prime Minister Andy Burnham and Commonwealth Sport President Donald Rukare at the OVO Hydro yesterday evening. Teams from 74 nations will participate in the 10-day event. The Indian contingent, led by flag bearer Mirabai Chanu and ceremonial baton bearer Lovlina Borgohain marched into the OVO Hydro Arena with athletes waving miniature tricolours. The contingent received a warm welcome from the Glasgow crowd as India's athletes celebrated the start of their campaign.

India opened their medal tally at the Commonwealth Games before the opening ceremony as the Olympic medallist boxer Lovlina moved straight into the women's 75kg semifinals after receiving a bye. With only five athletes in the draw, three competitors, including Lovlina, advanced straight to the last four, while the remaining two were scheduled to contest the lone quarterfinal match. Lovlina will begin her campaign on July 31 against Taafaki in the semifinals, with a spot in the gold medal bout at stake. India's lawn bowls contingent gave a flying start to India's campaign at the 2026 Commonwealth Games, registering two wins from two matches on the opening day.

Today, Gymnasts Tapeshwarnath Das, Swathish KP, Tapan Mohanty, and Yogeshwar Singh will begin the tournament in the men's team and individual rounds. Para Swimmer RVVBK Budigina will participate in the men's 100m freestyle S13 followed by the final later in the night. Srihari

Nataraj will clash with fellow swimmers in 50m backstroke heats followed by semifinals later in the day. The CWG 2026 will feature just 10 sports, nine fewer than at Birmingham 2022, with competitions spread across four venues within an eight-mile corridor. Athletics, swimming, 3x3 basketball, track cycling, weightlifting, bowls, artistic gymnastics, netball, boxing and judo make up the schedule for the game. Indian contingent comprises 125 members, including para athletics. India won 61 medals at the last Commonwealth Games. However, this year's Commonwealth Games presents a different challenge with fewer medal events and a significantly smaller sporting programme.

**CB/AJAY KUMAR/NET/0720**